౯, కాకరం శ్రీమహాలక్ష్మి స్త్రీస

మాజ షట్సంవత్సర సభలో [illegible]

రంజని శ్రీ [illegible] శా[illegible]

టి శ్రీమతిగారయిన కాపవరపు సావ

స్త్రగారు చెప్పిన ఉపన్యాసము.

మ. రా. రా. శ్రీ కల్లెపల్లి

రామమూర్తి పంతులు గారిచే

ప్రచురింపబడినది.

శ్రీ గాయత్రీ ప్రెస్,

[illegible] కాకరం.

1920.

వర్ణాశ్రమములను గురించి సిద్ధార్థి నా

మ సంవత్సర మార్గశిర మాసమందు గంజాంజిల్లా

శ్రీ గాకుళము లో శ్రీమహాలక్ష్మి స్త్రీ సమాజ ష

ట్సంవత్సర సభలో మహారాజశ్రీ సోదాంపురం

డా పాప్రైడ్రిట్రిట్ను గారిన కాపవరపు పాప

మ్మగారు చెప్పిన ఉపన్యాసము.

ఇష్టదేవ ప్రార్థనః స్వయం రచించిన శ్లోకము.

శ్లో॥ సీతాసమస్వితం కాంతం పూర్ణేందు

సదృశాననం। సవిద్యుద్ఘన సంకాశం రామచం

ద్రం నమామ్యహం॥ ఇత్యిష్టదేవతా వందనం। ఆ

చరించి వర్ణాశ్రమములను గురించి కించిదుప

న్యాసంబుం దెలియ జేయుచున్నాను। కరుణా స

మున్నిండగు శ్రీమన్నారాయణుండు లీలా వినో
దార్థమై జీవులుచేసిన పుణ్యాపాపకర్మల ననుస
రించి జంగమస్థావరములుగా రెండు విధములైన
సృష్టి చేసెను. స్థావరము లనగా వృక్షపర్వ
తములు జంగమములనగా పశుమృగపక్షి సర్ప,
వృశ్చిక, పిపీలికాదులను దేవమానవులును బ్రహ్మేం
ద్రాదులును యీప్రకారము సృ
ష్టించెను. ఈసృష్టిలో పాపోత్పత్తి పాపసామా
న్యములచే స్థావరములున్ను జంగములలో పశు,
మృగ, పక్షి, సర్ప, వృశ్చిక పిపీలికాదులును
న్ను, పుణ్యోత్పత్తి పుణ్యసామాన్యములుచే దే
వతలున్ను బ్రహ్మేంద్రాదులున్ను పుణ్య

పాపమిశ్రితముచే మనుష్యులనున్ను సృష్టించెను.
మనుష్యులలో సృష్టిమొదలు బ్రాహ్మ, క్షత్రియ,
వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములుగా సృ
ష్టించెను. యిందుకు శృతి ప్రమాణము బ్రాహ్మ
ణోస్యముఖమాసీత్। బాహూరాజన్యకృతః
ఊరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగం శూద్రో అ
జాయత ఇట్లు శ్రీభగవంతుండగు శ్రీమన్నారాయ
ణునిముఖమువలన బ్రాహ్మణులనున్ను బాహువు
లవలన రాజులనున్ను ఊరువులవలన వైశ్యుల ను
న్ను పాదములవలన శూద్రులనున్ను జీవులకర్మా
నుగుణ విభాగమువలన సృష్టించెను. ఇందుకు శ్రీ
భగవద్గీతా భగవద్వాక్యము ॥ శ్లో ॥ చాతుర

చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః అనియున్నది. ఇట్టి నాలుగువర్ణములలో [illegible]వర్ణమైన బ్రాహ్మణవర్ణము [illegible]చారములు గలదిన్ని, వేదాధ్యయనా[illegible]న్ను యజనయాజనములున్ను తపస్సు[illegible]న్ను కలదై శాంతి శమదమాద్యనంత కల్యాణ[illegible]ముల కాలయంబై యొప్పుచుండును. రాజులకు వేదవిహితాచారమైన కర్మలును తపస్సమాధి నిష్ఠయును మాత్రము కలదై యున్నది. పూర్వకాలములయందు రాజులవలనే వేదవిహితాచారమైన కర్మలున్ను తపస్సమాధినిష్ఠయు వైశ్యులకున్ను యుండెను. శూద్రవర్ణమునకు వేదవిహితాచారములున్ను త

సస్యశ్యామలమ్ము చేసి, దేవబ్రాహ్మణ భక్తిగలిగి యుండుట శ్రీభగవద్భక్తిగల శూద్రులు విప్రసమానులని చెప్పబడు. శ్లో॥ నశూద్రా భగవద్భక్తా విప్రాభాగవతాస్స్మృతాః అనియున్నది. ఈచాతుర్వర్ణములలో బ్రాహ్మణునకు బ్రహ్మచర్యాది నాలుగాశ్రమములు క్షత్రియ, వైశ్యులకు బ్రహ్మచర్యాది మూడాశ్రమములు మాత్రమే యున్నవి. శూద్రులకు బ్రహ్మచర్య గృహస్థవాన ప్రస్థయత్యాశ్రమములను యనాలుగాశ్రమములలో బ్రహ్మచర్యమునగా ఆ గురుశుశ్రూషయు జపతపస్స్వాధ్యాయము [illegible]కై స[illegible]వేదములను విధ్యుక్త సత్ప్రవర్తను స్వధర్మము

నిషిద్ధా భక్ష్యభక్షణా పేయస్త్రీసంగాది వర్జి-
తంబును సత్యధర్మాను చరితంబును శ్రీభగవద్భ
క్త్యాదులును కలదైయున్నది. గృహస్థాశ్రమ మన
గా స్వవర్ణ కన్యకా వివాహంబును అగ్నిశిశ్రూ
షయు దేవయజనపూర్వక సత్కర్మానుష్ఠానంబు
ను సత్యంబును నిషిద్ధ పదార్థవర్జనంబును
పరస్త్రీ పరపురుషసంగవర్జితంబును సాధుదూష
ణాపరితాపాది వర్జితంబును శ్రీభగవద్భక్తియుక్త
లక్షైయున్నది. వానప్రస్థాశ్రమమనగా ధర్మపత్ని
సమేతముగా వననివాసంబును జితేంద్రియత్వము
ను పూర్వాశ్రమని యుక్త అగ్నిశుశ్రూషాదిసత్క-
ర్మానుష్ఠానంబును శాంతసమవమాది గుణంబులు

ను భాగవతదయయును శ్రీభగవద్భక్తియు గలదై
యున్నది. యత్యాశ్రమమనగా కుటీచకబహూ
దక హంసపరమ హంసలనే సౌంజ్ఞలుగలిగి కా
మ్యకర్మానుష్ఠానవర్జితంబును ఈషణత్రయ వ
ర్జితంబును శీతోష్ణాదిద్వంద్వసమానంబును గలి
గి తపస్సమాధి నిష్ఠాగరిష్ఠతతో సర్వంబును
బ్రహ్మనారాయణ స్వరూపంబని యనుసంధా
నంబు గలదైయున్నది. ఇట్టివర్ణాశ్రమధర్మం
బులుగల మానవ జన్మంబునందు జ్ఞాన వి
జ్ఞానములచే నానందించు నైహికసుఖంబును
జన్మాది దుఃఖములు లేక పునరావృత్తి రహితమై
న మోక్షసంపదంబునొందు ఆముష్మిక సుఖంబును

సంపాదించుటకును స్త్రీలున్ను పురుషులున్ను. స
మానులైయున్నను స్త్రీలసమర్థులనిన్ని పురుషు
లు ధర్మపత్నీసమేతంబుగ చేయుపుణ్యకర్మలవల్ల
నే స్త్రీలుతరించుటకు సాధనమనిన్ని స్త్రీలకుగాను
పుణ్యకర్మలు చేయుటకు స్వాతంత్ర్యము లేదని
న్ని పురుషులుచెప్పిన మాటలువల్ల స్త్రీలువిద్యావి
హీనులగుటచే ఆమాటలు నమ్మివిద్యాజ్ఞాన సం
పాద్య మెఱుంగలేక యున్నారు. ద్వాపరయుగం
బున శ్రీమన్నారాయణుండు బలరామ కృష్ణా
వతారంబుల నవతరించి యమునాతీరంబున బల
రామకృష్ణులు గోపాలకులతో అశోకవృక్ష ఛా
యనుండి కొందరు గోపాలకులతో నిట్లనిరి. ఓ

గోపాలకులారా! యిప్పుట సమీపమునిపత్నైకరిగి అన్నపానాను లప్పుట మునులనడిగి తెమ్మనిచెప్పి బంపిరి. ఆగోపాలకులామునిపత్నైకరిగి యిట్లనిరి. ఓమహామునులారా! యిప్పుటసమీపఅశోకవృక్ష చ్ఛాయను శ్రీబలరామ కృష్ణులు గోపాలకులతో గూడియున్నారు. మిమ్ములనన్నపానాదులనడిగి తెమ్మని మమ్ములనుపంపినారు. అనిచెప్పినఆమును లు మేము వైశ్వదేవాది కార్యములుచేసిన పిమ్మ టగాని అన్నపానాములిచ్చుట లేదనిచెప్పిరి. ఆ గోపాలకులామాటలు వినివచ్చి శ్రీబలరామ కృ ష్ణులతో ఆప్రకారము విన్నవించిన విని శ్రీబల రామ కృష్ణులు ఆమునులు భార్యల అన్నపానాదుల

శోకించి ఆమునికాంతలు శీఘ్రముగా బలరా
మ కృష్ణులున్న అశోకవృక్ష ఛాయకరిగి తాము
తెచ్చిన భక్ష్యభోజ్య లేహ్య చోష్య పానీయాదు
లు ఆబలరామ శ్రీకృష్ణుల కారగింపజేసి గోపా
లకులకు తత్ప్రసాదాన్న [illegible] లొసంగిరి.
పిమ్మట శ్రీకృష్ణ భగవంతుండు ఆముని కాంతల
కుం పరమును ఐహికమునందు సౌభాగ్యైశ్వర్యాది సంప
దలున్ను విద్యాజ్ఞానభక్తి వైరాగ్యములున్ను ఆము
ష్మికంబున పునరావృత్తి రహితమై అఖండానంద
మైన ముక్తి వచ్చునట్లు వరంబులొసంగిన ఆముని
కాంతలు తమతమ యాగశాలలను జేరినపిమ్మట
అత్యంతం [illegible] మునులందరు విని యిట్లని విచారిం
చిరి, [illegible] మనపేరును [illegible] కట కటా మో[illegible]

యిట్టిమి కాంతలపాటియు బుద్ధిచేనునే శీటపంకి
గాన బోనెరుగ హేమమరాత్మ్రల మేము కల్మష
ద్భటులము విష్ణుమారగుల పాప్రిజ్ఞతలేల తపంబులే
ల పర్యటనను తేలకీలములు యాగములున్మరియే
ల కాల్పనే॥ అనిచింతా క్రాంత హృదయులైరి.
ఇందువల్లనే స్త్రీలున్ను ఐహికమునవిద్యాభిజ్ఞానములు
సంపాదించుటకున్ను అందువల్ల భక్తి వైరాగ్యంబు
లుగలిగి ఆముష్మికంబను శ్రీమన్నారాయణ సార్వ
నాదులాచరించి పునరావృత్తి రహితమైన ముక్తి
నొందుటకున్ను సముద్ధరిత స్త్రీలకున్ను శ్రీమన్నా
రాయణుండే యిచ్చుచున్నాడు. అట్టి శ్రీమ
న్నారాయణునకు నేను వందనంబు లాచరించుచు
న్నాను.

10248